TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 31

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | గురువారం 09 మే 2024 | పేజీలు 6


# నీకు సగం.. నాకు సగం

- పీఆర్వోలు, పీఏల ముసుగులో దందాలు
- పంపకాల్లో, యాడ్స్ ఇవ్వడంలో చేతివాటం
- వీళ్ల ద్వారా సదరు ఎమ్మెల్యేలకు చెడ్డపేరు
- ఆ ప్రజాప్రతినిధులకు తెలియకుండా పైరవీలు
- వారికి నచ్చిన వారికే లక్షల్లో ముడుపులు
- ఫిఫ్టీ.. ఫిఫ్టీ అంటూ బేరసారాలు
- పీఏలు, పీఆర్వోలకు పండుగలా మారిన ఎన్నికలు
- బీఆర్ఎస్ హయాంలోనూ అవే తప్పులు
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ తప్పని ఆరోపణలు

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్) ఎన్నికల సీజన్ వచ్చిందంటే పీఏలు, పీఆర్వోలు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పేపర్లకు యాడ్స్ విషయంలోనూ లేదంటే కార్యకర్తలకు ఖర్చుల విషయంలోనూ భారీ స్థాయిలో దోచుకుంటున్నారు. అభ్యర్థులకు, తమ ఎమ్మెల్యేలకు తెలియకుండా నీకు సగం.. నాకు సగం అంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అయితే.. ఇదంతా తమ బాస్‌లకు తెలిసే జరుగుతుందా.. లేక వీళ్లే అడ్వాంటేజీగా తీసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారా..? అనేది తెలియకుండా ఉంది. మొత్తానికి కొందరితో కుమ్మక్కై తమకు నచ్చిన వారికి లక్షలు పంచుతూ.. నచ్చని వారిని పక్కన పడేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే.. సామాజిక వర్గం లేదంటే పలుకుబడి ఉన్న వారితో తమ దందాను కొనసాగిస్తున్నారు. పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు పీఆర్వోలుగా పనిచేస్తున్నా.. అక్రమాల్లో మాత్రం గత ప్రభుత్వ పీఆర్వోలను గుర్తుచేస్తున్నారనే టాక్ నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళనే ఈ దందా మొదలైనా.. ఎంపీ ఎన్నికలకు వచ్చే సరికి మరింత పెచ్చుమీరినట్లుగా తెలుస్తోంది. మొత్తంగా అభ్యర్థుల ఖర్చులు, డబ్బులను వీరికి అప్పజెప్పడంతో వారు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా నడుస్తోంది.

## సామాజిక వర్గం లేదంటే పలుకుబడి..

చాలావరకు పీఆర్వోలు, పీఏలు తమ సామాజికవర్గానికి చెందిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. లేదంటే మార్కెట్లో పలుకుబడి ఉన్న వ్యక్తులనే దగ్గరకు తీస్తున్నారు. వారికే లక్షల్లో డబ్బులు ముట్టజెప్పుతూ.. ఫిఫ్టీ.. ఫిఫ్టీ అంటూ పంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. అటు వైట్ కాలర్ లీడర్లను అందలమెక్కిస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులకు తెలియకుండానే వారివారి పీఏలు, పీఆర్వోలు అంతా తామై వ్యవహరిస్తూ ఆ ప్రజాప్రతినిధుల యొక్క పర్సనల్ వ్యవహారాలను కూడా ఇతరులకు లీక్ చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా.. ఏ వ్యవహారమైనా తాము చూసుకుంటామంటూ సదరు వైట్ కాలర్ లీడర్లకు భరోసా ఇస్తూ.. సామాన్యుడిని తొక్కేస్తున్నారు. అటు పత్రికలకు యాడ్స్ విషయంలోనూ వారికి నచ్చినట్లుగానే వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎవరితో అయితే తమకు దగ్గరి సంబంధాలు ఉంటాయో.. వారితో పర్సంటేజీలు మాట్లాడుకొని సెటిల్ చేస్తున్నట్లుగానే తెలుస్తోంది. నిక్కచ్చిగా వార్తలు రాసే పేపర్లను.. భయం లేకుండా.. భజన లేకుండా నిజాలను బయటపెడుతున్న వారిని తొక్కి పెడుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.



మిగతా 2



కోహెడలో కూరగాయల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న వినోద్

అరచేతిలో వైకుంఠం చూపించి పోయిన మోడీ

3

ఏ ఒక్కరూ మిస్ కావొద్దు..





4



6

కాంగ్రెస్ పేదల పెన్నిధి

# నీకు సగం.. నాకు సగం..!

**పీఆర్వోలు, పీఏల ముసుగులో దందాలు**

**పంపకాల్లో, యాడ్స్ ఇవ్వడంలో చేతివాటం**

**వీళ్ల ద్వారా సదరు ఎమ్మెల్యేలకు చెడ్డపేరు**

**ఆ ప్రజాప్రతినిధులకు తెలియకుండా పైరవీలు**

**వారికి నచ్చిన వారికే లక్షల్లో ముడుపులు**

**ఫిఫ్టీ.. ఫిఫ్టీ షేరింగ్ అంటూ ముందే బేరసారాలు**

**పీఏలు, పీఆర్వోలకు పండుగలా మారిన ఎన్నికలు**

**బీఆర్ఎస్ హయాంలోనూ అవే తప్పులు**

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ తప్పని ఆరోపణలు**



(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

ఎన్నికల సీజన్ వచ్చిందంటే పీఏలు, పీఆర్వోలు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పేపర్లకు యాడ్స్ విషయంలోనూ లేదంటే కార్యకర్తలకు ఖర్చుల విషయంలోనూ భారీ స్థాయిలో దోచుకుంటున్నారు. అభ్యర్థులకు, తమ ఎమ్మెల్యేలకు తెలియకుండా నీకు సగం.. నాకు సగం అంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అయితే.. ఇదంతా తమ బాస్‌లకు తెలిసే జరుగుతుందా.. లేక వీళ్లే అడ్వాంటేజీగా తీసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారా..? అనేది తెలియకుండా ఉంది. మొత్తానికి కొందరితో కుమ్మక్కై తమకు నచ్చిన వారికి లక్షలు పంచుతూ.. నచ్చని వారిని పక్కన పడేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే.. సామాజిక వర్గం లేదంటే పలుకుబడి ఉన్న వారితో తమ దందాను కొనసాగిస్తున్నారు. పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు పీఆర్వోలుగా పనిచేస్తున్నా.. అక్రమాల్లో మాత్రం గత ప్రభుత్వ పీఆర్వోలను గుర్తుచేస్తున్నారనే టాక్ నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళనే ఈ దందా మొదలైనా.. ఎంపీ ఎన్నికలకు వచ్చే సరికి మరింత పెచ్చుమీరినట్లుగా తెలుస్తోంది. మొత్తంగా అభ్యర్థుల ఖర్చులు, డబ్బులను వీరికి అప్పజెప్పడంతో వారు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా నడుస్తోంది.

## అంతా మేమే.. అన్నింటా మేమే..

పీఆర్వోలు, పీఏల ముసుగులో పలువురు పలు దందాలకు తెరలేపారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వారు ఆడిందే ఆటగా నడుస్తూ వచ్చింది. ఇటీవల బీఆర్ఎస్ నుంచి పలువురు గెలుపొందిన ప్రజాప్రతినిధుల పీఆర్వోలు వారి వద్దే కొనసాగుతుండగా.. పదవులు కోల్పోయిన వారి నుంచి రిలీవ్ అయిన కొందరు కాంగ్రెస్ ప్రజాప్రతి నిధుల చుట్టూ తిరిగి.. చివరకు ఆ జాబ్ కొట్టేశారు. మరికొందరేమో పైరవీలతో ఆ జాబ్ సంపాదించారు. దాంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కాబట్టి ఇక వారికి తెలియకుండా తమ అతి తెలివిని ప్రదర్శిస్తున్నారని సమాచారం. ఏ ప్రజాప్రతినిధిని కలవాలన్నా ముందుగా అతని పీఆర్వోలను, పీఏలను ప్రసన్నం చేసుకోవాల్సిందే. చిన్న పనికైనా.. పెద్ద పనికైనా.. కష్టాల్లో ఉన్నామన్నా.. సాయం కావాలన్నా.. ముందుగా పీఆర్వోలను మచ్చిక చేసుకుంటేనే సామాన్య ప్రజల దరఖాస్తు సదరు ప్రజాప్రతినిధి టేబుల్ పైకి వెళ్తుంది. రాష్ట్ర మంత్రి నుంచి మొదలుకొని.. జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యేలను కలవాలంటే ఆ కార్యాలయంలో పీఆర్వో లేక పీఏలను కలిసి దరఖాస్తు ఇవ్వాల్సిన పరిస్థితి. అయితే.. ఇదంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొనసాగింది. కాంగ్రెస్ అధికారం చేపట్టాక పరిస్థితిలో మార్పు వస్తుందనుకుంటే యథా రాజా.. తథా ప్రజా అన్నట్లుగానే నడుస్తోంది. గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఆదర్శంగా తీసుకొని తమ కమీషన్ల దందాను యథేచ్ఛగా నడిపిస్తున్నారని టాక్ నడుస్తోంది.

## పైరవీల కేరాఫ్ ఈ పీఆర్వోలు..

పలువురు ప్రైవేటు పీఆర్వోలు ఆయా లీడర్ల పేరు చెప్పుకుంటూ పోలీస్ స్టేషన్, రెవెన్యూ ఆఫీస్, కలెక్టరేట్, రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో పలు అక్రమాలకు, పైరవీలకు పాల్పడినట్లు సమాచారం. ఒక డివిజన్ స్థాయి పోలీస్ అధికారి నుంచి మండల స్థాయి పోలీస్ అధికారి వరకు తాను చెబితే వినాల్సిందే అన్నట్లు వ్యవహరించినట్లు సమాచారం. తన దగ్గరి వాళ్లు ఎవరైనా పలు అక్రమాలకు పాల్పడిన సందర్భాల్లో పోలీస్ స్టేషన్ మెట్లెక్కకుండా.. వారిపై కేసులు కాకుండా రక్షించినట్లు వినికిడి. పలు భూ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలోనూ ఈ పీఆర్వోల పాత్ర కీలకం. సబ్ రిజిస్ట్రార్ స్థాయి నుంచి.. డాక్యుమెంట్ రైటర్ వరకు పరిచయాలను పెంచుకుంటూ తమ వారి భూ అక్రమ వ్యవహారాల్లో తలదూర్చడం పరిపాటిగా మారింది. కలెక్టరేట్‌లోనూ కాంట్రాక్టులు, బిల్లుల విడుదల కొందరు వైట్ కాలర్ లీడర్లకు కావాల్సిన పనులు చిటికెలో చేపించినట్లు సమాచారం.

## సామాజిక వర్గం.. లేదంటే పలుకుబడి..

చాలావరకు పీఆర్వోలు, పీఏలు తమ సామాజికవర్గానికి చెందిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. లేదంటే మార్కెట్లో పలుకుబడి ఉన్న వ్యక్తులనే దగ్గరకు తీస్తున్నారు. వారికే లక్షల్లో డబ్బులు ముట్టజెప్పుతూ.. ఫిఫ్టీ.. ఫిఫ్టీ అంటూ పంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. అటు వైట్ కాలర్ లీడర్లను అందలమెక్కిస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులకు తెలియకుండానే వారివారి పీఏలు, పీఆర్వోలు అంతా తామై వ్యవహరిస్తూ ఆ ప్రజాప్రతినిధుల యొక్క పర్సనల్ వ్యవహారాలను కూడా ఇతరులకు లీక్ చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా.. ఏ వ్యవహారమైనా తాము చూసుకుంటామంటూ సదరు వైట్ కాలర్ లీడర్లకు భరోసా ఇస్తూ.. సామాన్యుడిని తొక్కేస్తున్నారు. అటు పత్రికలకు యాడ్స్ విషయంలోనూ వారికి నచ్చినట్లుగానే వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎవరితో అయితే తమకు దగ్గరి సంబంధాలు ఉంటాయో.. వారితో పర్సంటేజీలు మాట్లాడుకొని సెటిల్ చేస్తున్నట్లుగానే తెలుస్తోంది. నిక్కచ్చిగా వార్తలు రాసే పేపర్లను.. భయం లేకుండా.. భజన లేకుండా నిజాలను బయటపెడుతున్న వారిని తొక్కి పెడుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

## కొత్తగా బాధ్యతల్లోకి వచ్చినా..

ఉమ్మడి జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు 8 మంది ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి 5 ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరందరికీ అఫీషియల్‌గా ఉన్న పీఏలు, పీఆర్వోలు కాకుండానే పర్సనల్‌గానూ కొంతమంది కొనసాగుతున్నారు. అధికారికంగా 20 మంది ప్రభుత్వ, ప్రైవేటు పీఆర్వోలు, పీఏలు.. అనధికారికంగా మరో 50 మంది వరకు ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కో ఎమ్మెల్యేకు మంత్రికి కలిపి ఇద్దరు నుంచి ఆరుగురు వరకు ప్రభుత్వ, ప్రైవేటు పీఆర్వోలు పనిచేశారు. ప్రస్తుతం సైతం పరిస్థితి అలానే ఉంది. వీరు.. మంత్రి షెడ్యూల్, ప్రొటోకల్ వ్యవహారం, సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ నిధులు, బిల్లుల మంజూరు తదితర వ్యవహారాలు చూసుకుంటారు. అయితే... అధికారం చేపట్టి ఐదు నెలలైనా కాకముందే సదరు ప్రజాప్రతినిధికి తెలియకుండానే బయటి రాజకీయాలు నడుపుతున్నారని తెలుస్తోంది. మంత్రి, ఎమ్మెల్యే పేర్లను బయట వాడుకుంటూ ఆర్థిక లావాదేవీలకు దిగుతున్నారని సమాచారం.

## ప్రత్యర్థికి పీఆర్వోల సేవలు..



ఒక ప్రజాప్రతినిధిని పబ్లిసిటీ చేసేందుకు పీఆర్వోల పాత్ర కీలకం. వారు ఉదయం నిద్రలేచిన నుంచి మళ్లీ నిద్రపోయే వరకు చేసే పనులు.. పాల్గొనే కార్యక్రమాలు షెడ్యూల్‌ను ఉపయోగించుకొని అక్కడ వారు ఏం మాట్లాడారు.. ఏయే పనులు చేశారు.. విమర్శలు, ప్రతివిమర్శలు.. హామీలు.. తదితర అంశాలన్నింటినీ ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయడంలో పీఆర్వోలది కీలక పాత్ర. ఒక ప్రజాప్రతినిధి తన చుట్టూ ఉండే చోటామోటా నాయకులను నమ్ముతారో లేదో కానీ.. పీఆర్వోను మాత్రం ప్రతీ విషయంలో సలహాలు, సూచనలు అడిగే పరిస్థితి. ఎందుకంటే ప్రస్తుత సోషల్ మీడియా పరిస్థితుల్లో ఒక వ్యక్తిని హైప్ చేయాలన్నా.. దించాలన్నా పీఆర్వోల ఆలోచన విధానంపైనే ఆధారపడి ఉంటుంది. ప్రధానంగా అతను రాసే వార్తపైనే ఉంటుందని చెప్పొచ్చు. పలు పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలను మరునాడు ఆయా సోషల్ మీడియా గ్రూపుల్లో, ఆయా కార్యక్రమాలు సెక్రటేరియట్‌కు, సీఎం ఆఫీసుకు పంపించాల్సిన బాధ్యతే వీరిదే. అయితే.. కొన్ని కొన్ని సందర్భాల్లో ప్రజాప్రతినిధిని హైలైట్ చేయాల్సింది పోయి.. వీరు హైలైట్ అవుతున్నారు. మంత్రి, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల్లో ప్రతీ వ్యవహారంలో తలదూరుస్తూ కీలకంగా వ్యవహరించేలా తమదైన శైలిలో రెచ్చిపోతున్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో భారీగా చేరికలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ బండారి పర్శరాములు-భవాని, రెడ్డి సంఘం అధ్యక్షుడు చెరుకు చిన్న మల్లారెడ్డి ఉపాధ్యక్షుడు భూంపల్లి రవీందర్ రెడ్డి, బండారి సత్తవ్వ-నర్సయ్య,నడిగొట్టు భాగ్యమ్మ-కిష్టయ్య, బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన నాయకులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

## క్రీడా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ తెలిపారు. గురువారం పెద్దపల్లి మండలం రాఘవపురంలో కోచ్ వి.సురేందర్ శిక్షణలో నిర్వహించబడుతున్న హ్యాండ్ బాల్ శిక్షణా క్యాంప్ ను, సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో కోచ్ ఎండి అస్లాం శిక్షణలో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ సందర్శించి శిక్షణ శిబిరాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ.సురేష్ మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థినీ, విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొప్పులను గెలిపించండి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** జూలపల్లి మండలంలోని పెద్దాపూర్, వెంకట్రావుపల్లి గ్రామాల శివారులో ఉపాధి హామీ పనుల కూలీలు, ఐకెపి సెంటర్ల వద్దకు మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రంథాలయ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ అభ్యర్థించారు. తదనంతరం రఘువీర్ సింగ్ మాట్లాడుతూ 420 దొంగ హామీలు ఇచ్చి దొడ్డిదారిన అధికారం చేజిక్కించుకుందని అన్నారు. అందరికీ అన్యాయం జరిగిందని, ప్రజలు గమనించాలని కోరారు. జూలపల్లి మండల ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి, కుమ్మరికుంట ఎంపిటిసి సభ్యుడు తమ్మడవేని మల్లేశం, నాయకులు కొండపల్లి కృష్ణమూర్తి, పూరెల్ల గంగయ్య, తొగరి శ్రీనివాస్, జె కె యాదవ్, కల్లేపల్లి అంజయ్య, దొమ్మటి నరేష్, చెరుకు రఘు, సావనపల్లి లచ్చయ్య, కొండపల్లి నవీన్, పోల్సాని శ్రీనివాస్ రావు, రేషవేణి మల్లయ్య, దుగ్యాల వెంకట్రావు, ఆర్ సతీష్, కొమ్మ సతీష్, పర్లపల్లి నర్సయ్య, చింతకుంట సది, బిడుగు సది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హమాలీ సోదరులు, రైతు కూలీలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# అరచేతిలో వైకుంఠం చూపించి పోయిన మోడీ

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** దేవుడి పేరుతో రాజకీయం చేసే ప్రధాని నరేంద్రమోడీ వేములవాడలో ఎన్నికల సభ కోసం వచ్చి రాజన్నను దర్శించుకుని కనీసం 500 కోట్లు అయినా ప్రకటించలేదని.. ప్రధాని మోడీ వేములవాడకు వచ్చి రూపాయి హామీ ఇవ్వకుండా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిపోయారని.. వారణాసి (కాశీ)ని వేల కోట్లతో అభివృద్ధి చేసిన మోడీ... దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్నకు ఎందుకు నిధులు కేటాయించలేదని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు. కోహెడ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావుతో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ మోడీకి దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేసుడే తప్ప వేములవాడ రాజన్నకు చిల్లిగవ్వ ఇవ్వడం లేదన్నారు.బండి సంజయ్ తన రాజకీయ భవిష్యత్ కోసం మాత్రమే ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నాడే తప్ప.. అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని పేర్కొన్నారు. బండి సంజయ్



ఐదేళ్లలో ఐదు కొత్తలు తేలేదని.. కనీసం ఒక్క గుడికి.. బడికి నిధులు తేలేదని ఏం పని చేయని బండి సంజయ్ కి ఎందుకు ఓట్లు వేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మార్పు తెస్తామంటే ప్రజలు నమ్మి ఆగమయ్యారని, ఇప్పుడు మోసపోయారని, కేసీఆర్ ఉన్నప్పుడు 24గంటల కరెంటు వచ్చేదని, కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలతో మోటార్లు కాలుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కేసీఆర్ కిట్ బంద్ అయ్యాయని, మళ్లీ ఊర్లలో సాగునీళ్లు, తాగునీళ్ల కష్టాలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు ఇప్పటివరకు రైతు బంధు ఇయ్యలేదని, తనను ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌కు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ తీసుకొస్తానని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక కళ్యాణలక్ష్మీ బంద్ అయిందని, తులం బంగారం ఎగబెట్టారని అన్నారు. సిమెంట్, స్టీల్‌తోపాటు నిత్యావసర ధరలు పెరిగాయని, కాంగ్రెస్ వంద రూపాయల బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ దేవుళ్లపై ఒట్లు వేసుడు మొదలుపెట్టాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని.. 150 రోజులైనా చేతులెత్తేశారని అన్నారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారని, ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ గుడి దగ్గరకు పోతే ఆ దేవుడి మీద ఒట్టు వేస్తున్నాడని, అన్నీ జూటా మాటలు చెపుతున్నాడని అన్నారు. గ్రామాల్లో ధాన్యం కొనడం లేదని, రైతులకు బోనస్ ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ప్రజలు తప్పిపోయి మళ్లీ కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే దొంగలకు సద్దికట్టినట్లు అవుతుందని చెప్పారు. బండి సంజయ్ ఐదేళ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కీర్తి సురేష్, రవీందర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటస్వామి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, నాయకులు మహేందర్, శ్రీకాంత్, లక్ష్మణ్, రహీం, కుమారస్వామి, శంకర్, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే పేదలకు న్యాయం

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూర్, చీకురాయి, రాంపల్లి, ముత్తారం, గౌరెడ్డిపేట గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరఫున ఎన్నికల ప్రచారం చేపట్టారు. వంశీ కృష్ణకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని చెప్పారు. గత పాలకులు అభివృద్ధిని మరిచి సొంత ప్రయోజనాల కోసం పనిచేశారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి మంత్రులతోపాటు ఎమ్మెల్యేలం కృషి చేస్తున్నామన్నారు.



# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కొప్పుల, దాసరి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** కాంగ్రెస్ పాలనలో సాగు నీళ్లందక పంట పొలాలు ఎండిపోయాయి మిగిలిన ఆ కాస్త పంట రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్దయి రైతులు పూర్తిగా నష్టపోయారని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు ఐకెపి సెంటర్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో సాగు నీళ్ళు ఇవ్వక సగం పంట పొలాలు ఎండిపోయాయన్నారు. మిగిలిన ఆ కాస్త ధాన్యం నిన్న కురిసిన అకాల వర్షానికి తడిసిపోయిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు దుఃఖంతో ఆవేదనతో ఉన్నారన్నారు. ఎకరాకు 25 వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ రాజయ్య, సలేంద్ర రాములు, ధర్మపురి, మాజీ సర్పంచ్ కారుపాకల సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, మామిడి నవీన్ కుమార్, కారుపాకల లక్ష్మీరాజం, భూర్ల రవి, బొడ్డుపల్లి రాజేశం, ఉండింటి పోచమల్లు, తగరం అనిల్, కల్వల తిరుపతి గౌడ్, మిట్టపల్లి నరేష్, కల్వల రాకేష్, అంజన్న, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఏ ఒక్కరూ మిస్ కావొద్దు..

**వంద శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి కావాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఏ ఒక్క ఉద్యోగి మిస్ కాకుండా చూడాలని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంతమంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.. ఎంత మంది ఓటు వేయలేదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రెండు రోజులు గడువు పెంచిందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ శుక్రవారం వరకు అవకాశం కల్పించిందని చెప్పారు. ఓటు వేయకుండా మిగిలిపోయిన ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకో వాల్సిన బాధ్యత ఉందని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న కరీంనగర్ జిల్లాకు చెందిన 5434 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు మొత్తం 6843 మంది ఉద్యోగులు ఉండగా, 5434 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఇంకా 1409 మంది ఓటు హక్కును వినియోగించుకో లేదని, వారందరినీ మోటివేట్ చేసి సెంటర్ కు రప్పించి ఓటు వేసేలా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. 100% ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది ఓటింగ్ సందర్భంగా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అధికారులు ప్రత్యేక దృష్టి శుక్రవారం సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పండి

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ పిలుపు**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి హటావో, దేశ్ కి బచావో నినాదం మొదలైంది బెజ్జంకిలోనే అని చాడ స్పష్టం చేశారు. బెజ్జంకిలో గురువారం పలు వాణిజ్య, వ్యాపార సంస్థల యాజమాన్యాల వద్ద ప్రచారం చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గత సంవత్సరం క్రితం బెజ్జంకిలోనే ఈ నినాదాలు ఇవ్వడం జరిగిందని ఆయన తేల్చిచెప్పారు. బిఆర్ఎస్ పరిపాలన గుండు సున్నా అని, పదేళ్లలో వారు సాధించింది ఏమీ లేదని, నిధులు నియామకాలు ఏవి రాలేదని, యువత నిర్వీర్యమైందని, ఆత్మగౌరవం లేకుండా పోయిందని, ఉద్యోగులను చిన్నచూపు చూశారని, అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన స్పష్టం చేశారు. అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కూడా ఏకపక్షంగా, నియంతృత్వ ధోరణితో కెసిఆర్ ఆవిష్కరించారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులతో పాటు ప్రజాస్వామ్యవాదులు ప్రజలు అందరూ చేతి గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. హిందుత్వ ఎజెండా పేరుతో, సెంటిమెంట్ పేరుతో 10 యేళ్లు అధికారాన్ని చెలాయించారని ఆయన తెలిపారు. సిపిఐ కరీంనగర్, సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నేతలు లింగాల శ్రీనివాస్, పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,రూపేష్ , సంగెం మధు, న్యాలపట్ల రాజు, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, అక్కరవెని పోచయ్య, బోనగిరి మహేందర్, జెల్లా ప్రభాకర్, మానాల రవి , మెట్ట నాగరాజు, రొడ్డ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ప్రజల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం, పార్టీ కాంగ్రెస్ అని అనంతగిరి మాజీ సర్పంచ్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతగిరి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజల వద్దకు వెళ్లి కలిశారు. చేతి గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ పార్లమెంటు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అంతగిరి లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డీ,ముత్తరెడ్డి,కుంభం ముత్తయ్య,బండిపెల్లి ముత్యం, గుడ్ల నరేష్, గొట్టిపర్తి ముత్యం, గురుప్రసాద్,అరుకల నవీన్,రాయమల్లు, నాగరాజు, మహేష్, ప్రశాంత్, వినయ్, అరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో గురువారం మండల యువజన సంఘాల అధ్యక్షుడు బెంద్రం తిరుపతి రెడ్డి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండారి రాజు, గజ్జెల శ్రీనివాస్, తిరుపతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామగుండం:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఉపాధి హామీ కూలీలను, గ్రామాల ప్రజలను కలుస్తూ అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో అధికారంలో ఉన్నప్పుడు బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలను నిండా ముంచారని అదేకాకుండా ఇప్పుడు ఎ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు తిరుగుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని, స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తామని, ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు పెంచలేదన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

# మతతత్వ బిజెపి అభ్యర్థులను ఓడిద్దాం

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ పదో డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో సిపిఐ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలువు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు బత్తిని చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉండి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా సంక్షేమాన్ని మరిచి పెట్టుబడి దారి వర్గాలకు కొమ్ము కాస్తున్నారని,దేశంలోని యువతి యువకులకుఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చేప్పి ఉద్యోగ అవకాశలు కల్పించకుండా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మతోన్మాదం హెచు మీరిందని ఈ విధానాలు దేశ సమగ్రతను దెబ్బ తీసేలా ఉన్నాయని బిజెపి ప్రభుత్వం ప్రజలపై ఆర్ఎస్ఎస్ కాషాయ భావజాల విధానాలను ప్రజలపై రుద్దేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారని ఈ చర్యలు శాస్త్ర దృక్పథం కలిగిన భారత పౌరులు తిప్పి కొట్టాలన్నారు. నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలను రాజకీయంగా ఎదుర్కొలేక అధికార దాహంతో సిబిఐ, ఇడి లాంటి దర్యాప్తు సంస్థలను గుపిట్లో పెట్టుకొని రాజకీయంగా నిర్వీర్యం చేయాడానికి కుట్ర చేస్తున్నారని,ఇదే కాకుండా మళ్ళీ అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని మార్చి ఎస్సి,ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు మార్చుడానికి చీకటి కుట్ర పన్నారని ఈ పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా అలోచించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులను గెల్పించాలని బీజేపి ఆభ్యర్థులను తరిమికొట్టాలని పైడిపల్లి రాజు బత్తిని చంద్రయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులుమంజుల, పోచయ్య, రమేష్, రజిత సావిత్రి, పద్మ, లత, రమ స్వప్న, రమ్య,శోభ రమేష్,శ్రీనివాస్,లక్ష్మి, లలిత, శారద అనిత , అంజలి, జ్యోతి, శ్రీలత, లావణ్య, జ్యోతి, మాధవి, మానస సంధ్య, శైలజ, విజయ తదితరులు పాల్గొన్నారు.



## తంగళ్లపల్లిలో జోరుగా ఎన్నికల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఫిషరీష్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆగష్టు 15లోపు 2 లక్షలలోపు రైతు రుణమాఫీ చేయనుందని, ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుద్దాల శ్రీనివాస్, భూపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రసమయి పుట్టినరోజు ఆడియో రిలీజ్




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదినం ఏప్రిల్ 15న ఉండడంతో పాటను స్వయంగా రచించి విష్ణు పాడారు. దీనికి నిర్మాతగా గుండారం గ్రామానికి చెందిన సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోడపట్ల తిరుపతి వ్యవహరించారు. ఈ మేరకు బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో గురువారం ఆడియో వీడియోను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, చింతలపల్లి వేణు రావు, బోడపట్ల తిరుపతి, ఇల్లంతకుంట మండల బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, ఎలుక దేవయ్య, సాన రమేష్, గొడ్డటి బాబు, దామర బాబు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదేవి సహిత బొడ్రాయి వార్షికోత్సవం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మండలంలోని జంగంరెడ్డి పల్లె గ్రామంలో శ్రీదేవి భూదేవి సహిత బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమం మాజీ సర్పంచ్ శ్రీలత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజాది కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్లను (బొడ్రాయి) దర్శించుకున్నారు.



## బెజ్జంకిలో స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మండల కేంద్రమైన బెజ్జంకి లో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పేరాల మానస బస్టాండ్ ప్రాంతంలో గురువారం ప్రచారం నిర్వహించారు అనంతరం అక్కడున్న వారితో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పార్టీలకు అవకాశం కల్పించారు , కానీ ఎలాంటి అభివృద్ధికి నియోజకవర్గ నోచుకోలేదని, తనకు ఒకసారి అవకాశం కల్పించండి అని వేడుకున్నారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో మాటలతో చెప్పడం కాదు, చేసి చూపిస్తాను అని ఆమె చెప్పుకున్నారు. తన గుర్తు లాప్టాప్ అని స్పష్టం చేశారు.



## చీలాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** చిలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు బీఆర్ఎస్ పార్టీ నేతలు వెళ్లి ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి, పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నమూనా బ్యాలెట్‌ను తీసుకెళ్లి, ఓటు హక్కు వినియోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంతం శ్రీనివాస్, పవ్వాడి మల్లికార్జున్, బండి పల్లి సంపత్, చిలుక రాజు, శ్రీకాంత్, లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, సంతోష్, హరీష్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులున్నారు.



## తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ నేతల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తిమ్మాపూర్:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఉల్లెంగుల ఏకానందం కోరారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పొరండ్ల, రేణుకుంట, వచ్చునూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను కలిశారు. కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి మళ్లీ ఓట్లను ఏ విధంగా అడుగుతుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో బండారి కుమార్, మాజీ సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతి రెడ్డి, కిన్నెర సతీష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992





# కాంగ్రెస్ పేదల పెన్నిధి..

6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం..

ఎమ్మెల్యే సత్యనారాయణ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, గరీభి హటావో అనే నినాదం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎమ్మెల్యే మండలంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పొత్తూర్, నర్సక్కపేట్, జవహర్ పేట్, గాలిపల్లి, ముస్కాన్ పేట్, తాల్లపల్లి, పత్తికుంటపల్లి, కేశన్నపల్లె, వంతడుపుల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురయినా 6 గ్యారంటీలు అమలు పరుస్తామని,100 రోజుల్లో ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్‌లకు 500 సబ్సిడీ పథకాలు అమలు చేస్తున్నామని త్వరలో రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ వెంకటరమణా రెడ్డి, మాజీ ఎంపీపీ ఐలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, పసల వెంకటి, భాస్కర్ రెడ్డి, కేశవ రెడ్డి, అనంతగిరి వినయ్, ఆకుల సత్యం, మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి, జెట్టి మల్లేశం, యశ్వంత్, ఎల్లారెడ్డి, గజందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సిరిసిల్ల ఏఆర్ఓ పరిధిలోని సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులకు ఈ నెల 12 వ తేదీన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, ఈ నెల 13 వ తేదీన రిసెప్షన్ సెంటర్ల వద్ద నిర్వర్తించాల్సిన బాధ్యతలపై గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడారు. అందరూ కలిసి టీమ్ వర్క్ చేసి ఎన్నికల విధులను విజయ వంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ఏఆర్ఓలో మొత్తం 30 సెక్టార్లు ఏర్పాటు చేశామని, రిజర్వ్ సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ నెల 12 వ తేదీన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ మధ్యాహ్నంలోగా పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ఆయా సిబ్బంది తమకు కేటాయించిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని స్పష్టం చేశారు. 13వ తేదీన రిసెప్షన్ సెంటర్ల వద్ద తగిన ఏర్పాట్లు చేశామని వివరించా రు. సెక్టార్ ఆఫీసర్స్ తమ పరిధిలోని పీఓలు ఇవ్వాల్సిన పత్రాలు అన్ని తీసు కొని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించా లని సూచించారు. రిసెప్షన్ సెంటర్ బాధ్యులు అన్ని పత్రాలు జాగ్రత్తగా చూసుకొని తీసుకోవాలని ఆదేశించా రు. అనంతరం ఉద్యోగుల సందేహాల ను నివృత్తి చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, మాస్టర్ ట్రైనర్ మహేం దర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బెజ్జంకి మండలంలో గడ్డం విస్తృత పర్యటన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గం బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ, తిమ్మాయపల్లి, ముత్తన్నపేట్, దాచారం, బెజ్జంకి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మండలంలోని పలువురు దళిత సంఘాల నాయకులను, అంబేద్కర్ సంఘాల నాయకులను కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అలాగే ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల చెంతకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం వారికి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంకటి సురేష్, ఆగయ్య, మధు, సంపత్, రాజేష్ గురూజీ, సంపత్, దీటి బాల నర్సు, రాజు, బోనగిరి శ్రీనివాస్, ఏల శేఖర్ బాబు, బీగుల్ల మోహన్, కనగండ్ల రాజేశం, శ్రీనివాస్, లింగంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.





# సిపిఎం నేతల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తిమ్మాపూర్ (బెజ్జంకి):** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాలలో సిపిఎం నేతలు గురువారం ప్రచారాన్ని నిర్వహించారు. కొత్తపల్లి, పర్లపల్లి, మొగిలిపాలెం, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాలలో శ్రామికులతో, ఉపాధి హామీ కార్మికులతో, రైతులను, రైతు కూలీలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, రాజేశం, వడ్ల రాజు, పున్నం రవి, తిమ్మాపూర్ మండల సిపిఎం కార్యద్శి మాతంగి శంకర్, తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము,నగునూరి శ్రీనివాస్, తమ్మినేని కిరణ్,పోలు రమేష్, మాతంగి హరీష్, దోనపాటీ మధు, వంశీ, గొట్టేముక్కల సంపత్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సంజయ్‌కే మా మద్దతు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** పోరాట యోధుడు బీజేపీ కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు పొన్నూరు వినోద్ కుమార్, మనికొండ రమేశ్ ప్రకటించారు. కష్టాల్లో ఉన్నవాళ్లకు నిరంతరం అండగా ఉంటూ పిలిస్తే నాయకుడు బండి సంజయ్ అని పేర్కొన్నరు. కరీంనగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తొలుత వెంకటేశ్వర్లు స్పందిస్తూ 'రాష్ట్రంలో 23 శాతం జనాభా మున్నూరు కాపులు అన్ని రంగాల్లో వెనకబడిన ఉన్నారని, రాజకీయంగా కాపులకు ఎప్పుడు అన్యాయమే జరుగుతుందన్నారు. మున్నూరు కాపులుసహా అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నేత సంజయ్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ కి పూర్వ వైభవం రావాలంటే సంజయ్ గారికి పార్టీ అధిష్టానం తగిన పదవి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పొన్నూరు వినోద్ కుమార్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బండి సంజయ్ కి తమ సంఘం తరఫున పూర్తి మద్దతూ ప్రకటిస్తున్నామన్నారు. బీజేపీ పార్టీని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లిన వ్యక్తి బండి సంజయ్ అని, రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పాత బస్తీ చార్మినార్ భాగ్య లక్ష్మి నుంచి శంఖం పూరించిన అభినవ శివాజీ బండి సంజయ్ ని, జీహెచ్ఎంసీ లో 48 మంది బీజేపీ కార్పొరేటర్లు గెలవడంలో బండి సంజయ్ చేసిన కృషి అనన్య సామాన్యమన్నారు. ప్రజల కోసం నిత్యం తపించే బండి సంజయ్ ని ఎంపిగా గెలిపించాలని మున్నూరు కాపు సభ్యులతో పాటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరారు. బండి సంజయ్ ను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.